

అన్నపూర్ణ స్టూడియోలో అక్కినేని అఖిల్ వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి


# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 9 జూన్ 2025


సంపుటి: 15, సంచిక: 64, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


అమెరికాలోకి ఆ విదేశీయులకు

## నో ఎంట్రీ

12 దేశాల పౌరుల రాకను నిషేధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు



2లో..

నా స్కూల్ బీజేపీ... టీడీపీలో కాలేజీ...

# రాహుల్ వద్ద ఉద్యోగం

## దత్తాత్రేయ, కిషన్ రెడ్డి కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు: సీఎం రేవంత్

జాతీయస్థాయిలో వాజ్‌పాయ్‌కు ఉన్న గౌరవం రాష్ట్రంలో దత్తాత్రేయకు ఉంది


పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే దత్తన్న

గౌలిగూడ గల్లీ నుండి గవర్నర్ వరకు ఎదిగిన నేత బండారు

రైల్వే పాసులు తిరుపతి దర్శనాలకు సిఫారసు లేఖలు ఇచ్చేవారు

మా నిర్ణయాలలో దత్తాత్రేయ స్ఫూర్తి ఉంటుంది

హర్యానా గవర్నర్ ఆత్మకథ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు చూసినప్పటికీ దత్తాత్రేయ ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు.

### గౌలిగూడ టు గవర్నర్ వరకు

గౌలిగూడ గల్లి నుంచి హర్యానా గవర్నర్ వరకు ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సాధారణ ప్రజలతో ఆయనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. పేదలు చేసుకునే చిన్న చిన్న వేడుకల్లో ఆయన ..మిగతా 2లో



హైదరాబాద్ చేరుకున్న

## ప్రభాకర్‌రావు

### సుప్రీం ఆదేశాలతో 14 నెలల తర్వాత ఆయన అమెరికా నుంచి వచ్చారు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరు కానున్నారు

హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి దుబాయి మీదుగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్ట పీఎస్‌లో గతేడాది కేసు నమోదైన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోసం అధికారులు సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన కొద్ది రోజులకు ప్రభాకర్‌రావు అమెరికా వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులు నలుగురిని అరెస్టు చేశారు. వారిచ్చిన వాంగ్మూలం మేరకు ప్రభాకర్‌రావును భారత్ రప్పించేందుకు పోలీసులు ప్రయత్నించారు. సుప్రీంకోర్టు ..మిగతా 2లో

దత్తాత్రేయ పేరుకే హిందుత్వం...

## మతం మాత్రం భారతీయం

బండారు దత్తాత్రేయ

'ఆటో బయోగ్రఫీ' పుస్తకావిష్కరణలో సీఎం చంద్రబాబు



హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటోబయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ'ను ఇవాళ హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. అనంతరం పుస్తక ప్రతులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ..మిగతా 2లో

## నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

### తెలంగాణ కేబినెట్ విస్తరణ



హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగింది. రాజ్‌భవన్‌లో నూతన మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే ఎస్సీల నుంచి వివేక్ (మాల), ..మిగతా 2లో

## మాగంటికి కేసీఆర్ కన్నీటి నివాళులు

### మాగంటి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ ప్రగాఢ సానుభూతి



హైదరాబాద్ జూన్ 8(నిఘా న్యూస్)

జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ..మిగతా 2లో

కాలేశ్వరంపై విచారణను...

## సీబీఐకి అప్పగించండి

నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను

కాళేశ్వరం కమిషన్‌ను అనేకసార్లు పొడిగించారు

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



2

కాంగ్రెస్‌లో అలకలు..

## నేతల బుజ్జగింపులు

ఓదార్పు యాత్ర చేపట్టిన రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి



హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

ఎట్టకేలకు అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన ఏడాదిన్నరకు మళ్లీ కేబినెట్ విస్తరించారు. ఆదివారం జరిగిన కేబినెట్ విస్తరణలో ముచ్చటగా ముగ్గురికే రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కింది. దీంతో తమకు ..మిగతా 2లో

## మళ్లీ పాత రోజులు వస్తాయా?

భారత్‌లో ఆరు వేలు దాటిన కరోనా కేసులు

24 గంటల్లో వైరస్‌తో ఆరుగురు మృతి

2



తమిళనాడుకు కేంద్రం

## 6.80 లక్షల కోట్లు ఇచ్చింది

వచ్చే ఏడు తమిళనాడు, బెంగాల్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వాలు

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

తమిళనాడు జూన్ 8 (నిఘా న్యూస్)

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రోజు తమిళనాడులోని మదురైలో అమిత్‌షా పర్యటించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ ఆఫీస్ బేరర్లతో ఏర్పాటు చేసిన 'కార్యకర్త సమ్మేళన్'లో ఆయన ..మిగతా 2లో

# నా స్కూల్ బీజేపీ... టీడీపీలో కాలేజీ... రాహుల్ వద్ద ఉద్యోగం

**మొదటి పేజీ తరువాయి...**

భాగం అయ్యేవారని గుర్తుచేశారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో తనకు చాలా సన్నిహిత సంబంధాలున్నాయని వివరించారు. నా స్కూల్ చదువు బీజేపీలో, కాలేజీ చదువు టీడీపీలో ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను' అని రేవంత్ వివరించారు. తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ ఉన్నప్పటికీ ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చానన్నారు. ఆయన అజాత శత్రువు అని కొనియాడారు.

**మా నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంది**

జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయికి ఉన్న గౌరవం



రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారు నేర్చుకోవాలని సూచించారు. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ అని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం తమకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారన్నారు. తమ నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉ ంటుందని అన్నారు.

**మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చు**

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్‌ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సీఎం సరదాగా వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్ చేరుకున్న ప్రభాకర్‌రావు

**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశాలతో అమెరికా నుంచి ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చారు. ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ప్రభాకర్‌రావు భారత్‌కు చేరుకున్నారు. ఇదే కేసులో అరెస్టైన ఇతర నిందితులు ఇచ్చిన సమాచారంతో ప్రభాకర్‌రావును ప్రశ్నించబోతోంది. సిట్ టీమ్. ప్రభాకర్‌రావు ద్వారా రాబట్టే అంశాలతో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కొలిక్కి వస్తుందని సిట్ భావిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్రంలో సంచలనంగా మారిన తర్వాత ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభాకర్ రావు పాస్ట్‌పోర్టును రద్దు చేసింది. అయితే మే 29న ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ పునరుద్ధరించాలని, ట్రావెల్ వీసా జారీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు వీలు వీలు కల్పించాలనే ఉద్దేశంతో సుప్రీం ఈ ఆదేశాలిచ్చింది. అయితే భారత్‌కు వచ్చేందుకు అవసరమైన ట్రావెల్ డాక్యుమెంట్ వచ్చాక మూడు రోజుల్లోగా హైదరాబాద్‌కు వచ్చి విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. బీఆర్ఎస్ హయాంలో సిట్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పంజాగుట్ట పోలీసులు 2024, మార్చి 10న కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావే. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని గతంలో హైకోర్టును ఆశ్రయించారు ప్రభాకర్‌రావు. కానీ ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేశారాయన. సుప్రీం కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరవుతున్నారు. ప్రభాకర్ రావు 14 నెలలుగా అమెరికాలో ఉన్నారు. ఆయనపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీస్ కూడా జారీ చేసింది. నాంపల్లి కోర్టు ఆయనకు వ్యతిరేకంగా ప్రొక్లెమేషన్ ఆర్డర్ జారీ చేసింది. ఈ నెల 20 లోపు ఆయన గనక విచారణకు హాజరు కాకపోతే అధికారికంగా ప్రకటించిన నేరుస్తుడిగా ప్రకటించే అవకాశం ఉంది.

# దత్తాత్రేయ పేరుకే హిందుత్వం... మతం మాత్రం భారతీయం

**మొదటి పేజీ తరువాయి...**



ఏపీ సీఎం చంద్రబాబు, విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు అందజేశారు. దత్తాత్రేయ తన 70 ఏళ్ల జీవిత పార్శ్వాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఆయణ్ని దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారని తెలిపారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఆయన ఎదిగిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. దత్తాత్రేయ తన జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉ ద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. దత్తాత్రేయది పేరుకు హిందుత్వమే కానీ మతం మాత్రం భారతీయమని చాటిచెప్పారని చంద్రబాబు వెల్లడించారు.

'దత్తాత్రేయ కోరుకుంది జనహితం, ఆయనది లౌకిక వాదం. ఆయన పాటించేది మత సామరస్యం. అలయ్ బలయ్ పేరుతో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత దత్తాత్రేయకే దక్కింది. అందరినీ కలుపుకుని పోయే ఆయనకు విరోధులు ఎవరూ ఉండరు. బండారు దత్తాత్రేయకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదు. ఆయనది ఆదర్శ రాజకీయ జీవితం. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు, సీఎంలకు ఆయన లేఖలు రాశారు. లేఖలు రాయడంలో అంబాసిడర్‌గా నిలిచారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఉత్తర, దక్షిణ భారత ప్రజలతో ఆయన మమేకమయ్యారనిచంద్రబాబు తెలిపారు. అంతేకాకుండా దత్తాత్రేయ పుస్తకావిష్కరణ కార్యక్రమం ద్వారా తన పాత మిత్రులను కలవటం ఆనందంగా ఉందని గుర్తు చేసుకున్నారు. వెనక్కి తిరిగి చూసుకుంటే తన 40 ఏళ్ల జీవితాన్ని నెమరువేసుకున్న భావన కలిగిందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ, ఏపీ, ఒడిశా, త్రిపుర గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, జస్టిస్ అబ్దుల్ నజీర్, కంభంపాటి హరిబాబు, ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, కాంగ్రెస్ నేతలు కె.కేశవరావు, వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణను... సీబీఐకి అప్పగించండి

**హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)**

తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉ ండటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు. బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల. ఈ సందర్భంగా మాట్లాడుతూ

'నన్ను కమిషన్ పిలిచింది, కమిషన్ కూడా సాక్షిగా రమ్మని పిలిచింది తప్ప దోషిగా పిలవలేదు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ ను బయట పెట్టండి, మీకు చేతకాకపోతే సిబిఐకి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తాము. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు. దోషులను బయట పెట్టకపోతే నీకు శిక్ష తప్పదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద మాటల దాడి చేస్తారు. ఈ ఆరోపణలను, దాడులను తిప్పి కొట్టే సత్తా బీజేపీ కార్యకర్తలకు ఉండాలని ఈటల పేర్కొన్నారు.

# తమిళనాడుకు కేంద్రం 6.80 లక్షల కోట్లు ఇచ్చింది

**మొదటి పేజీ తరువాయి...**

ప్రసంగించారు. మధురైను మార్పునకు ప్రతీకగా నిలిచే నగరంగా అమిత్‌షా అభివర్ణించారు. తమిళనాడులోని అధికార పీఠం నుంచి డీఎంకేను గద్దె దించడానికి బీజేపీ 'కార్యకర్త సమ్మేళన్'తో నాంది పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ – అన్నా డీఎంకే కలిసి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని తమిళనాడులో ఏర్పాటు చేస్తాయని కేంద్ర హోంమంత్రి విశ్వాసం వెలిబుచ్చారు. డీఎంకే సర్కారు పాలనలో 100 శాతం ఫెయిలైందని, దాన్ని ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. 2026లో పశ్చిమ బెంగాల్‌లోనూ ఎన్‌డీఏ సర్కారే ఏర్పడుతుందని అమిత్‌షా అన్నారు.

**'టాస్మాక్‌లో భారీ స్కాం**

"తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్)లో భారీ స్కాం జరిగింది. కనీసం ఈ స్కాం విలువతో సమానమైన నిధులనైనా ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో 2 క్లాస్‌రూంలను నిర్మించి ఉండాల్సిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. డీఎంకే అవినీతిమయ పాలన వల్ల రాష్ట్రంలోని పేదలు, మహిళలు, పిల్లల జీవితాలు ప్రతికూలంగా ప్రభావితం అయ్యాయన్నారు. స్టాలిన్ సర్కారును గద్దె దింపి తీరుతామనే ప్రతిజ్ఞను తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పాలని సీఎం స్టాలిన్‌ను అమిత్‌షా ప్రశ్నించారు. గత పదేళ్లలో తమిళనాడుకు కేంద్ర సర్కారు రూ.6.80 లక్షల కోట్లు ఇచ్చినప్పటికీ, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని సీఎం స్టాలిన్ అడుగుతుండటం విడ్డూరంగా ఉందన్నారు.

**మీనాక్షి ఆలయంలో అమిత్‌షా పూజలు**

అంతకంటే ముందు అమిత్‌షా అధ్యక్షతన బీజేపీ తమిళనాడు రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం జరిగింది. మధురైలోని ప్రఖ్యాత మీనాక్షి ఆలయంలో అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం క్రితమే డీఎంకే పార్టీ జనరల్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఆ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీకి వ్యతిరేకంగా డీఎంకే పలు తీర్మానాలు చేసింది. ఈనేపథ్యంలో ఆదివారం రోజు తమిళనాడులో అమిత్‌షా పర్యటించడం, బీజేపీ ఆఫీస్ బేరర్లలో ఉత్తేజం నింపేలా ప్రసంగించడం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనూ తమిళనాడులో కేంద్ర హోంమంత్రి పర్యటించారు. బీజేపీ– అన్నా డీఎంకే మధ్య మరోసారి పొత్తు కుదిరిందని అప్పట్లో ఆయన ప్రకటించారు.

**బీజేపీ - అన్నా డీఎంకేలది సరైన జోడీ : నైనార్**

నాగేంద్రన్, తమిళనాడు బీజేపీ చీఫ్ మధురైలో జరిగిన బీజేపీ 'కార్యకర్త సమ్మేళన్'లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ మాట్లాడుతూ డీఎంకేపై ధ్వజమెత్తారు. డీఎంకే పాలనా వైఫల్యం వల్లే తమిళనాడులో శాంతిభద్రతలు గాడితప్పాయన్నారు. పశ్చిమ కొంగు ప్రాంతం పరిధిలోని పలు గ్రామాల్లో వృద్ధుల టార్గెటెడ్ హత్యలను పోలీసులు ఆపలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అన్నా డీఎంకేతో కలిసికట్టుగా ముందుకు సాగేందుకు నిబద్ధత, అంకితభావాలతో సమాయత్తం కావాలని బీజేపీ శ్రేణులకు నైనార్ నాగేంద్రన్ పిలుపునిచ్చారు. బీజేపీ, అన్నా డీఎంకే పార్టీలది రాజకీయంగా సరైన జోడీ అని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్‌డీఏ కూటమి నుంచి వీలైనంత ఎక్కువ మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడమే తన లక్ష్యమని నాగేంద్రన్ వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారతదేశపు ఉక్కు మనిషి. ఆయన మరో సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటివారు అని నైనార్ నాగేంద్రన్ కొనియాడారు.

**ఏకైక సంకల్పంతో ముందుకు సాగండి: అన్నామలై**


అధికార డీఎంకేను గద్దె దింపాలనే ఏకైక సంకల్పంతో ముందుకు సాగాలని బీజేపీ శ్రేణులను తమిళనాడు బీజేపీ ముఖ్య నేత కె.అన్నామలై కోరారు. ఈ సంకల్పం సిద్ధించే వరకు అలుపెరగకుండా పోరాడాలన్నారు.

# మళ్లీ పాత రోజులు వస్తాయా?

## భారత్‌లో ఆరు వేలు దాటిన కరోనా కేసులు

## 24 గంటల్లో వైరస్‌తో ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ జూన్ 8 (నిఘా న్యూస్)**



దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. దేశంలో కొత్తగా 11 వందలకు పైగా కేసు నమోదవ్వగా మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు క్రాస్ చేసింది. గత 24 గంటల్లో కొవిడ్‌తో ఆరుగురు మృతి చెందడం బెంబేలెత్తిస్తోంది. కేరళలో ముగ్గురు, కర్నాటకలో ఇద్దరు మృతి, తమిళనాడులో ఒకరు కరోనాతో మృతి చెందారు. ఇక 1950 కేసులతో కేరళ టాప్‌లో ఉండగా ఆర్వాత 822 కేసులతో గుజరాత్ సెకండ్ ప్లేస్‌లో ఉంది. ఇక పశ్చిమ బెంగాల్‌లో 693 కేసులు నమోదవ్వగా మహారాష్ట్రలో 595, కర్నాటకలో 366 యాక్టివ్ కేసులున్నాయి. ఇటు ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులున్నట్లు వెల్లడించిన అధికారులు. ఇక దేశవ్యాప్తంగా కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో తెలుగు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. ఏపీ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో కొవిడ్ ప్రత్యేక వార్డులు, స్క్రీనింగ్ సెంటర్లను ప్రారంభించారు. కొవిడ్ పరీక్షలను కూడా పెంచాలని వైద్యారోగ్య శాఖ నుంచి ఆదేశాలొచ్చాయి. జ్వరం, దగ్గు, జలుబుతో ఎవరు వచ్చినా టెస్టులు తప్పనిసరి చేస్తున్నారు. ఇక తెలంగాణలో కొవిడ్ కంట్రోల్‌లోనే ఉంది. అయితే, కొవిడ్ కేసులు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే ఒకవేళ కేసుల సంఖ్య పెరిగినా సరే వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్న అధికారులు. ఇప్పటికే ఆక్సిజన్ సిలిండర్లు, బెడ్లు, కావాల్సిన అన్ని సదుపాయాలతో రెడీగా ఉన్నాయని తెలిపారు. అన్ని జిల్లాలకు గైడ్‌లైన్స్ కూడా పంపించారు. మొత్తంగా ప్రస్తుతానికైతే ఆందోళన అక్కర్లేదంటున్న వైద్యులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందంటున్నారు.

# కాంగ్రెస్‌లో అలకలు.. నేతల బుజ్జగింపులు

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి పదవులు వస్తాయని భావించిన పలువురి ఆశలు ఆడియాసలు అయ్యాయి. దీంతో వారంతా అలక వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రంగంలోకి దిగి బుజ్జగింపు పర్వానికి తెర తీశారు. ఆ క్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేరుకుని ఆయన్ని బుజ్జగించారు. ప్రస్తుత పరిస్థితులు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా అలకబూనిన నేతలకు బుజ్జగించే ప్రయత్నం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మా మొరను పార్టీ అధిష్ఠానం వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లపాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో కొట్లాడటం జరిగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు లేకుండా మేం పని చేయలేమని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల డిమాండ్ మేరకు మంత్రి పదవి అడుగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడింది మేమే నని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మంత్రి పదవి వచ్చినా.. రాకున్నా పార్టీ లైన్‌లోనే ఉంటామని కుండ బద్దలు కొట్టారు. పొరపాట్లు చేయవద్దని పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నామని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు మంత్రి పదవులు ఇస్తే కార్యకర్తలు బాధపడతారని పేర్కొన్నారు. తప్పులు చేయకుండా పార్టీ లైన్‌లో పని చేయాలని ఆయన పార్టీ కేడర్‌కు సూచించారు. వ్యక్తిగత నిర్ణయం తీసుకోవద్దని తెలిపారు. పది ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాకు గతంలో ఆరుగురు మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ పక్షానే తాను ఉంటానని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. అధిష్ఠానానికి చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలని పీసీసీ చీఫ్‌ను కోరామన్నారు. పార్టీ బాగోగుల కోసమే చెప్తున్నామన్నారు. పార్టీకి ఇబ్బందికర పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమర్థిస్తామని స్పష్టం చేశారు. కొట్లాడి అధికారంలోకి వచ్చాక పార్టీకి నష్టం జరుగుతోందన్నారు. పార్టీకి చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పానని స్పష్టం చేశారు. నా సామాజిక వర్గమే అడ్డుగా వస్తే పార్టీ కోసమైనా త్యాగం చేస్తానంటూ ఆయన తేల్చి చెప్పారు. పదవీ త్యాగానికి కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

మరోవైపు మంత్రి పదవి రాకపోవడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్, మంత్రి జి వివేక్.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో భేటీ అయ్యారు. సామాజిక సమీకరణాలతోపాటు పలు అంశాలు వల్ల కేబినెట్‌లో చోటు దక్కలేదని రాజగోపాల్ రెడ్డికి వారు వివరించినట్లు తెలిపారు. అలాగే సుదర్శన్ రెడ్డితోపాటు ప్రేమసాగరరావుల నివాసాలకు వీరు వెళ్లి,విారిని సైతం బుజ్జగించినట్లు తెలుస్తోంది.

# మాగంటికి కేసీఆర్ కన్నీటి నివాళులు

**మొదటి పేజీ తరువాయి...**

ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉ న్న నాటి నుండి నేటి వరకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని అనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకం మన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు. సీఎం సీఎం రేవంత్ మాగంటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అమెరికాలోకి ఆ విదేశీయులకు నో ఎంట్రీ

**న్యూయార్క్ జూన్ 8:** అమెరికాలోకి 12 దేశాల పౌరులు ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. విదేశీ ఉగ్రవాదుల నుంచి అమెరికాను రక్షించడానికే ఈ నిషేధం విధించినట్టు ఇంతకు ముందు ట్రంప్ తెలిపారు. ఈ దేశాలు వీసా భద్రతపై సహకరించడంలో విఫలమవడం, ప్రయాణికుల గుర్తింపులను ధృవీకరించలేక పోవడం, నేర చరిత్రల రికార్డులను తగినంతగా ఉ ంచకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. నిషేధాజ్ఞల తర్వాత అఫ్గానిస్థాన్, మయన్మార్, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిత్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాల పౌరులు అమెరికాలోకి ప్రవేశించే అవకాశం లేదని అధికారులు తెలిపారు. మరోవైపు బురుండీ, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజువెలా నుంచి వచ్చే సందర్శకులపై ఆంక్షలను మరింత పెంచుతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. ఈ ఏడు దేశాల పౌరుల ప్రవేశంపై పాక్షికంగా ప్రభావం పడనుంది. కొలరాడోలోని బౌల్డర్ కౌంటీలో ఇటీవల యూదులపై ఈజిప్టుకు చెందిన ఓ వ్యక్తి సీసా బాంబులతో దాడి చేసిన తర్వాత 12 దేశాల పౌరులపై ట్రంప్ నిషేధం విధించారు. సరైన పత్రాలు లేని విదేశీ పౌరులు అమెరికాలో ఉండటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

# నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి...**

అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు.

**గడ్డం వెంకటస్వామి వారసుడిగా..**

గడ్డం వివేక్ చెన్నూరు నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో తెరాస(ప్రస్తుతం భారాస)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో తెరాస నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ వివేక్ తెరాసలో చేరారు. ఎంపీ టికెట్ దక్కకపోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత భాజపాలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్.. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 2024లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా వివేక్ కుమారుడు వంశీ గెలిచారు.

**ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి**

అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. భారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో ఆయన కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986–1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1996–2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010–2012 మధ్య కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా పనిచేశారు.



ఉప్పల్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో నిర్మించ తలపెట్టిన మల్లన్న దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లికార్జునగర్ కాలనీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగేష్, గాలయ్య ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి నరసింహారెడ్డి, సమ్మయ్య,దీపక్,ప్రణయ్ బన్నీ, వేణు, గోపి తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్, జూన్ 8 (నిఘా న్యూస్):

## సత్యవతిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కుటుంబానికి అండగా ఉంటానని భరోసా**



**చిలుకానగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సత్యవతిని చిలుకా నగర్ లోని వారి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి చికిత్స పొందుతున్న వైనాన్ని, కుటుంబ సభ్యుల యోగక్షేమాన్ని తెలుసుకొని అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జల్లి మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి, మాస శేఖర్, అన్య బాలకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లే స్కూల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



**చిలుకానగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో లిటిల్ మిలీనియం ప్లే స్కూల్‌ను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లే స్కూల్ ను ఏర్పాటు చేసిన స్కూల్ కరస్పాండెంట్ మహేష్ ప్రియాంకను అభినందించారు మంచి ఉద్దేశంతో ప్లే స్కూల్ ని ఏర్పాటు చేశారని పిల్లలు చిన్న వయసు నుంచే మంచి అలవాట్లను నేర్పుతూ ప్రోత్సహించాలని మంచి నడవడి నేర్పాలని, తల్లిదండ్రులను గౌరవించే విధంగా ప్రతి స్కూల్లో టీచర్లు బోధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, కాంగ్రెస్ నాయకులు బజార్ జగన్ గౌడ్, బిజెపి నాయకులు బోరంపేట మురళి, బిఆర్ఎస్ నాయకులు ఉదయ్, ఈస్ట్ మల్లయ్య కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, కాలనీ సభ్యులు యాకోబు రెడ్డి, కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, కృష్ణయ్య, సత్యనారాయణ, గౌస్, స్కూలు యాజమాన్యం పేరెంట్స్ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో కాంగ్రెస్ నేతల బస్తీబాట



**మల్లాపూర్, జూన్8 (నిఘా న్యూస్):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం పర్యటించారు. జరుగుతున్న అబివృద్ధి పనులను పరిశీలించి అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీలో ప్రధానంగా ఉన్న సమస్యల గురించి ఆరా తీసి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి, అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి, చౌదరి, మన్నన్, రషీద్, విలయత్ ఖాన్, హనన్, శ్రీశైలం, శ్రీనివాస్, సత్యనారాయణ సంజయ్, రాము, ఆర్.వెంకన్న, బి.శ్రీనివాస్, వి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి మరణం పట్ల జిఎంఆర్ దిగ్భ్రాంతి

**పటాన్‌చెరు, జూన్ 8 (నిఘా న్యూస్):** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు సీనియర్ నాయకులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరుసగా మూడుసార్లు శాసన సభకు ఎన్నికై ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సాధించుకున్న గోపీనాథ్ మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు లేదా ఇందిరమ్మ ఇండ్లు
- జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం, నిధులు మంజూరుకు హామీ
- వనపర్తి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

**పెబ్బేరు, జూన్8 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తిగా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. యంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరిపాలననందిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టుల నిజాలను, సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాలను సమాకుర్చడంల, రైతులకు, వ్యాపారస్తులకు మౌలిక వసతులు, సాగు నీరు, విధ్యుత్ సౌకర్యాలు కల్పించడం విఫలమైదన్నారు. నిర్లక్ష్యానికి, నిస్పృహకు లోనైనాప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు. చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలి పోయిన వనపర్తి జిల్లా మండలాల ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటానని జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా, నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యం కల్పిస్తానన్నారు. జర్నలిస్టులకు భవిష్యత్తులో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఎళ్ల వేళలా అందు బాటులో ఉంటానని భరోసా కల్పించారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలపై ఫిర్యాదు

**ఎమ్మెల్యే బొజ్జల సతీమణి రిషితా రెడ్డి**



**శ్రీకాళహస్తి, జూన్ 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు జర్నలిస్ట్ కృష్ణం రాజు పై తెలుగుమహిళలతో కలిసి ఫిర్యాదు చేసిన బొజ్జల రిషితా రెడ్డి రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్ళపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. ఓ న్యూస్ ఛానల్ నందు ప్రముఖ విశ్లేషకుడు కృష్ణంరాజు కించపరిచే విధంగా మాట్లాడడం తగదని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పై చేసిన వాఖ్యలపై తెలుగు మహిళలతో కలిసి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ గోపీ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఏపీ రాజధాని, అమరావతిని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని ఆకాంక్షిస్తూ, మహిళా రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఎన్డీఏ ప్రభుత్వానికి అందచేసారని గుర్తు చేశారు. రాజధానికి భూములు త్యాగం చేసిన మహిళల పట్ల ఓ ఛానల్ చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణంరాజు అసభ్యంగా, అగౌరవంగా అమరావతి ఒక వేశ్యల రాజధాని మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. దీనికి వైసీపీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆమె హెచ్చరించారు. తల్లిని, చెల్లిని అగౌరపరిచేలా అ పార్టీ సోషల్ మీడియాలో, అలాగే పత్రిక, ఛానెల్ నందు విచ్చలవిడిగా తప్పుడు కథనాలు వండి వార్చడం వల్లనే ఆ పార్టీని రాష్ట్రంలోని మహిళలందరూ వైకాపాను 11 సీట్లకే పరిమితం చేసి, బుద్ధి చెప్పారని మండిపడ్డారు. ఇంకా అదే తరహాలో ప్రవర్తిస్తే ఈసారి ఒక సీటు కూడా దక్కదని హెచ్చరించారు. మహిళలతో పెట్టుకుంటే మహిళల సత్తా ఏమిటో త్వరలోనే వైకాపా పార్టీకి, ఆ పార్టీ నాయకులకు చూపిస్తారని రిషిత రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో కంట రమేష్ కిట్టు బుజ్జి మీర్జావలి ఖాదరవల్లి బాలాజీ మహిళ నాయకులు సుమతి రేణుక మల్లీశ్వరమ్మ పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ వారి విగ్రహ పునఃప్రతిష్ట



**కేఎల్‌ఆర్‌ను సన్మానించిన ఆలయ నిర్వాహకులు**

**మహేశ్వరం, జూన్ 8(నిఘా న్యూస్):** ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై ఉండాలని శ్రీపోచమ్మ తల్లిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేడుకున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసి గుడి నిర్మాణంతో పాటు అమ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు. ప్రతీ బిడ్డపై శక్తి రూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ, ఉపాధి దొరికేలా చూడాలని కిచ్చెన్న వేడుకున్నారు. కళ్యాణం, బోనాలను గ్రామస్తులంతా కలిసి ఓ పండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు లక్ష్మారెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి ఆలయ నిర్వాహకులు మూల హన్మంత్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, ఎలుక సుధాకర్ రెడ్డి, ఇమ్మిడి జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్, అందుగుల సత్యనారాయణ, దంతోజు నర్సింహా చారి మంచాల భాస్కర్, గుల్వి దేవేందర్, గజాడి ఐలయ్య,రాకేష్ గౌడ్ చిత్తరి లక్ష్మయ్య, కేసీడి భుపాల్ రెడ్డి, రామప్రతాప్ రెడ్డి, మూల శ్రీకాంత్ రెడ్డి,గజాడి మల్లేష్, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**వరంగల్, జూన్ 8 (నిఘా న్యూస్):** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన హనుమకొండ మరియు వరంగల్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ భవన మొదటి అంతస్తుని ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నన్ను ఎన్నికల్లో నిబద్ధతతో అండగా నిలిచారని ఈ వేదిక ద్వారా వారికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ వర్గం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు .వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ భవనం ఉపాధ్యాయ సంఘ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని. భవిష్యత్తులో పి ఆర్ టి యు టి ఎస్ కు సంబంధించిన ఏవైనా అవసరాలుంటే తన దృష్టికి తీసుకు వస్తే పూర్తి స్థాయిలో సహకరిస్తాను అని తెలిపారు. ఇది బోధకుల సమిష్టి శక్తి, ఉపాధ్యాయుల ఐక్యతకి ప్రతీక. ఇది ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన చిరస్మరణీయ ఘట్టం అని కొనియాడారు. ఒక సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే. మన దేశ భవిష్యత్తు కట్టడంలో ఉపాధ్యాయులు ఒక నిర్దిష్టమైన పునాది వేశారన్నారు. సమాజానికి నిజమైన విలువలతో కూడిన పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదని అన్నారు. పి ఆర్ టి యు టిఎస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో, విధ్యారంగ అభివృద్ధికి పాటుపడడంలో ముందుంటూ, ప్రభుత్వానికి మేలైన సలహాదారులుగా పనిచేస్తూ వస్తోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సంస్థకు ఎమ్మెల్యే నాయిని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అధికారులు, పి ఆర్ టి యు టిఎస్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ భవనంను అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు జగదీష్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీరజ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

– మేడిపల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):

## రామంతపూర్‌లో ప్లే స్కూల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**పాల్గొన్న డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా**



**రామంతాపూర్, జూన్ 8 (నిఘా న్యూస్):** రామంతపూర్ గాంధీనగర్ లో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జోన్ ఇంచార్జి, రైతు డిస్టిక్ కో ఆర్డినేటర్, అడ్వకేట్ జాజుల గౌరీ నెలకొల్పిన మై చోటా స్కూల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, ట్రై కార్ సంస్థ చైర్మన్ రంజాన్ కుమార్, వెంపటి శీనుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చోటా స్కూల్లో పిల్లలు స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం, సానుకూల స్వీయ భావాన్ని వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అభివృద్ధి చేసే వినూత్నమైన, పోషణ, ఉత్తేజకరమైన వాతావరణాన్ని పిల్లలకు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## వేముల మహేందర్‌కు జ్యోతిష్య శిఖామణి పురస్కారం



**కరీంనగర్‌రూరల్, జూన్ 8 (నిఘా న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని దుర్షెడ్ వార్డుకు చెందిన వేముల మహేందర్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు శ్రీనివాస జ్యోతిష పరిశోధన వైద్య జ్యోతిష, వాస్తు శాస్త్ర అంతర్జాతీయ సంస్థ వారు ఇటీవల విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఈ బిరుదును వేముల మహేందర్ కు ప్రధానము చేశారు. జ్యోతిష్య శాస్రంలో చేస్తున్న కృషిని గుర్తించి వారికి ఈ అవార్డును ప్రధానం చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ చైర్ పర్సన్ కుముదవల్లి సముద్రాల, సరస్వతి పుత్రులు మాన్య శ్రీ ఆచార్య సముద్రాల, ఆర్గనైజర్ వెంకట రామయ్య. తో పాటు జ్యోతిష, వాస్తు శాస్త్ర పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, జూన్ 8 (నిఘా న్యూస్):** నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో పటాన్చెరు పట్టణానికి చెందిన జిఎంఆర్ ఆటో యూనియన్ అధ్యక్షులు దస్తగిరిని ఉపాధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆటో డ్రైవర్లకు తగు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోనూ సముచిత ఇల్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం దస్తగిరిని అభినందించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ సోదరుడు అఖిల్, అపూర్వల వివాహం ఈనెల నాలుగో తేదీన జరిగింది. ఢిల్లీలో ఉన్న కారణంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ వివాహానికి హాజరు కాలేదు. ఆదివారం ఉదయం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్పొరేటర్ ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

– అంబర్‌పేట, జూన్ 8(నిఘాన్యూస్):

## బోడుప్పల్లో 329వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల

### అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**బోడుప్పల్, జూన్ 8 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 329వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దళితుల ప్రయోజనాలను తుంగలో తొక్కి, ఏండ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని నత్తి మైసయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూమిలేని దళిత రైతులకు ప్రభుత్వం 3 ఎకరాలు చొప్పున అందించి దళితులను ఆదుకోవాలని, నత్తి మైసయ్య కోరారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, రామకృష్ణ, మాలాద్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతను పరామర్శించిన తుంగతుర్తి



**మేడిపల్లి, జూన్ 8(నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పరి ఉదయ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆసుపత్రిలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానంలో నాగ దేవత విగ్రహ ప్రతిష్ట



**చిలుకానగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ లోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయ కమిటీ యాదవ సంఘం, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బొడ్డుపల్లి సురేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన నాగప్రతిష్ట కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు. జాతకంలో నాగ సర్ప దోషం, కుజ దోషం, సంతాన సమస్యలు ఉన్నవారు, వివాహం కానివారు ఆలయానికి విచ్చేసి నాగ దేవతలను దర్శించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ బొడ్డుపల్లి సురేష్ శర్మ సూచించారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ అభివృద్ధికి కృషి

### డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి



**అల్వాల్, జూన్ 8 (నిఘా న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడలో ప్రసిద్ధిగాంచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం స్వామివారి ఆలయంలో ఆదివారం ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. దేవాలయ విస్తరణలో భాగంగా అన్న ప్రసాద భవనం, కళ్యాణ మండపం, గోశాల, వేద పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు 200 చదరపు గజాలు స్థలాన్ని కొనుగోలు చేసుకునేందుకు అడ్వాన్స్ గా 70 లక్షల రూపాయలు ఆదివారం చెల్లించామని ఆయన చెప్పారు. దేవుని కృప వల్ల ముందుకు సాగే అదృష్టం కలి గే భాగ్యం దక్కుతుందని, దాని కోసం భక్తులు ఆలయ అభివృద్ధికి భూదాన యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో నఖిలీ విత్తనాల జోరు

### సిపిఎం కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్



**సంగారెడ్డిద, జూన్ 8 (నిఘా న్యూస్):** రైతే లేనిదే రాజ్యం లేదని రాజకీయ పార్టీలు తెలుపు తున్నాయి. రైతులను మోసం చేస్తున్నా చర్యలు చేపట్టడంలో జిల్లా అధికారులు పూర్తిగా విఫలం చెందు తున్నారని సిపిఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్ పేర్కొన్నారు.సదాశివపేట పట్టణంలో ఉన్న విత్తనాలు ఎరువుల విక్రయ దుకాణాల్లో నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్ముతున్న వ్యాపారస్తుల పైన కఠిన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. నకిలీ విత్తనాల ముఠాను పోలీసులు పట్టుకొన్నా జిల్లా. వ్యవసాయ అధికారులకు చలనం లేదని తెలిపారు. భూమి నమ్ముకొని ఉన్న రైతన్నాలకు నకిలీ వ్యాపారులు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయలేని స్థితిలో జిల్లా వ్యవసాయశాఖ ఉండటం సిగ్గు చేటని అన్నారు. సదాశివపేటలో నకిలీ విత్తనాలు రాజ్యం ఏలుతున్న అధికారుల్లో చలనం లేదని పేర్కొన్నారు. ఉన్న ప్రతి దుకాణాల్లో జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ చేయాలని ఉన్నా తు తూ మంత్రంగా తనిఖీ చేసి చేతులు దులుకొ%శీ%టున్నారని తెలిపారు. సదాశివపేట పట్టణంలో అనేక ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు రైతులు తెలుపు తున్నారని పేర్కొన్నారు. 900 వందల పత్తి ప్యాకెట్ 1200 అధిక ధరలు అమ్మి సొమ్ము చేసుకోంటున్నారని పేర్కొన్నారు. రైతులు అవసరాలను ఆసరగా చేసుకొని దోచుకు తింటున్నారని ఆరోపించారు. పట్టణంలో ఏ దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారో అధికారులు పర్యవేక్షణ చేసి నిజానిజాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా బొబ్బిలిగామ గ్రామం రైతులు పత్తి విత్తనాలు తీసుకొని పోతే అసలు పత్తి పంట రాలేదన్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోయామని గతంలో పెద్ద ఎత్తున రైతులు ఆందోళనలు చేశరన్నారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల పత్తి పంట రాకపోవడం వల్ల అప్పులపాలై రైతులు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నవని తెలిపారు. ప్రతి ఏటా వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులను మోసం చేస్తున్నా వ్యాపారస్తులపైన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు ప్రతి దుకాణాలు పర్యవేక్షణ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులు మోస పోతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చెర్యలు చెపట్టలన్నారు.రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బ్రెయిన్ ట్యూమర్‌ను ముందే గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

### సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అరుణ్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** బ్రెయిన్ ట్యూమర్ ను త్వరితగతిన గుర్తించి సరైన సమయంలో తగిన చికిత్స పొందితే ప్రాణాలను రక్షించవచ్చని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ బ్రాంచ్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అరుణ్ రెడ్డి పేర్కొన్నారు. బ్రెయిన్ ట్యూమర్‌లపై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడం, సమయానికి వైద్యం అందించడం కీలకమని అన్నారు. జూన్ 8న ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించేందుకు శనివారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన వైద్య చికిత్సలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేర్ హాస్పిటల్స్ 'పవర్ ఆఫ్-3' పేరుతో ప్రచారం ప్రారంభించిందని తెలిపారు. అత్యవసర చికిత్సను బలోపేతం చేయడానికి, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 30 నిముషాల్లో చేరుకునే 5జి టెక్నాలజీతో కూడిన అంబులెన్సులు అందుబాటులోకి తెచ్చిందన్నారు. చికిత్సకు లొంగని తలనొప్పి, కాళ్లూ, చేతుల్లో తిమ్మిరి, జలదరించినట్లు అవుతుండటం, ఏకాగ్రత కుదరక పోవటం, జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలు, మానోభావాలు, వ్యక్తిత్వంలో మార్పులు, బాలెన్స్ కోల్పోయి తూలటం, పొట్టలో వికారం, వాంతులు, వినికిడి, దృష్టిలో ఇబ్బందులు ఉంటే ఇవి బ్రెయిన్ ట్యూమర్ అనే తీవ్రమైన నర వ్యవస్థ సంబంధిత వ్యాధికి ప్రారంభ లక్షణాలు కావచ్చని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం సంస్థ ప్రకారం, ప్రతి యేటా ప్రపంచ వ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా బ్రెయిన్, నర్వస్ సిస్టమ్ ట్యూమర్లు బాధ పెడుతున్నాయన్నారు. మన దేశంలో ఏటా సుమారు 40 వేల కొత్త కేసులు, చాలా వరకు ఈ ట్యూమర్లు తీవ్రమైన స్థాయికి చేరిన తర్వాతే గుర్తించ బడుతున్నాయని అన్నారు.

## అమీన్‌పూర్‌లో ముదిరాజ్ భవన నిర్మాణ పనులు ప్రారంభం

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్‌పూర్, జూన్ 8 (నిఘా న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథం, ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పటాన్చెరులోని ముదిరాజ్ భవన్ ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువ లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజిలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు తగదు

- అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి
- బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు



**బెల్లంకొండ, జూన్ 8 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని వేశ్య రాజధాని అని చెప్పి, ఇది ఒక దుర్మార్గమైన చర్య. మొన్న ఎన్నికల్లో మహిళల చేత చావు దెబ్బ తిన్నాకానీ వీళ్ళల్లో ఇంకా సంస్కారం రాలేదు. ఎన్నికల ముందు కూడా అమరావతి మీద విషం చిమ్మి, మహిళల పట్ల అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వీళ్ళకి ఇంకా బుద్ధి రాలేదంటే , ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం వీళ్ళ పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉంది. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వీళ్ళని ఇంట్లో మహిళలు కూడా వీళ్ళకి అన్నం, నీళ్లు ఇవ్వకుండా చెప్పులతో కొట్టాల్సిన పరిస్థితి ఈరోజు ఉంది. మీరు ఏ విధంగా అయితే మాట్లాడుతున్నారో, మహిళలు మీకు బుద్ధి చెప్పే పరిస్థితి ఉంది. ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాల్సిన పరిస్థితి ఉంది. ఇష్టారాజ్యంగా మేము రెచ్చగొడతాం, ఇష్ట రాజ్యాంగ మేం మాట్లాడతామంటే ఊరుకునే పరిస్థితి లేదు. మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే తగిన బుద్ధి ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి. లేకపోతే తగిన మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు కూడా వస్తాయని హెచ్చరించారు. మహిళా కమిషనర్ తక్షణమే సుమోటోగా కేసు నమోదు స్వీకరించి వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నామన్నారు.

## పేద మహిళకు తోపుడు బండి అందజేత




**అనంతపురం జూన్ 8 (నిఘా న్యూస్):** అనంతపురం పట్టణంలోని కళ్యాణదుర్గం రోడ్డు నందు ఉన్న నరిగెమ్మ గుడి దగ్గర ఉన్న వెంకటమ్మకు జీవనోపాధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 12 వేల రూపాయలు విలువచేసే తోపుడు బండిని ఆమెకు విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రికి చెందిన సభ్యులు ఫరూక్ మహమ్మద్, శివ శంకరయ్య, వడ్డి చంద్రశేఖర్, శ్రీ రంగయ్య, నారబోయిన శంకర్, కరుణాకర్, శ్రీహరి, కుమారస్వామి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాటం చేసిన పార్టీ సీపీఐ

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 8 (నిఘా న్యూస్):** పేదల పక్షాన నిలబడి పోరాటం చేసిన పార్టీ సీపీఐ పార్టీ అని సిపిఐ నాయకులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ-2లో చిర్ర శేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాలు బ్రతికి ఉండి పేదవాడి గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పేదల ప్రక్షాళ పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించే మార్గంలో పోతున్న పార్టీ సిపిఐ. తెలంగాణ గడ్డమీద ఆ రోజుల్లో వెట్టి చాకిరి విముక్తి చేయాలని. భారత కమ్యూనిస్టు పార్టీ భూ పోరాటాలు చేసి ఎంతోమంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చిన ఘనత సిపిఐ కార్మికుల పక్షాన, కష్టజీవుల పక్షాన, మాట్లాడి వాళ్ళ కష్టసుఖాల్లో పంచుకున్న పార్టీ సిపిఐ. తెలంగాణ ప్రజలందరికీ. 100 గజాల జాగాను ఇప్పిచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సిపిఐ గా డిమాండ్ చేస్తూ పేదవాడికి ఉచిత వైద్యం, ఉచిత విద్య కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సౌకర్యం అందజేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు 1200 రూపాయలను ఇవ్వాలని, భూదాన్ భూమిలో భూ పోరాటం చేస్తున్న గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్క పేదవాడికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కరెంటు వసంతి కల్పించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రావి నారాయణరెడ్డి కాలనీ-2 శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిర్రా శేఖర్, సహాయ కార్యదర్శిలుగా, వేటూరి ఈశ్వరయ్య, మహేందర్, 16 మంది కార్యవర్గ సభ్యులతో ఈ కమిటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ , ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరి సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆమనిగంటి వెంకన్న, చిలుకూరి పుల్లయ్య, కాటి అరుణ, వట్టి నవనీత, ధూపం నిరంజన్, జట్టి కాశి, దేవమ్మ, సుజాత, చిర్రా కవిత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి జాతర

### పెద్దమ్మ తల్లి, నల్ల పోచమ్మ ధ్వజస్తంభ ప్రతిష్ట



**తూప్రాన్, జూన్ 8 (నిఘా న్యూస్):** గత మూడు రోజులుగా వైభవంగా కొనసాగుతున్న పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి, నల్ల పోచమ్మ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేయడం జరిగింది, పెద్దమ్మ తల్లి వివాహ మహోత్సవంతో అమ్మవారికి బోనాల సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్ డీ సీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి ముఖ్య నాయకులు అతిథులుగా హాజరై ప్రత్యేక పూజను జరిపించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాజీ చైర్మన్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్నె కృష్ణ, దోమలపల్లి కృష్ణ, ఆంజనేయులు, తలారి యాదగిరి, మన్నె వెంకటేష్, చింతల రవీందర్, ప్రశాంత్, పవన్, శేఖర్, మహేష్, రాహుల్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, అనిల్ రెడ్డి, ముదిరాజ్ గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

## మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డిపై కేసు నమోదు



**కొలిమిగుండ్ల, జూన్ 8 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రి పల్లె గ్రామానికి చెందిన చెక్క వెంకట్రాముడు అనే వ్యక్తిని మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి బెదిరించాడని ఆదివారం తలారి చెక్క వెంకట్రాముడు కొలిమిగుండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొలిమిగుండ్ల మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టర్ గా పని చేస్తున్నప్పుడు వారి నుండి రాళ్లు మట్టి తోలడానికి కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన చెక్క వెంకట్రాముడు ట్రిప్పర్లను బాడుగకు పిలుచుకొని చేసిన పనికి సుమారు 17లక్షల రూపాయలు బాడిగ డబ్బులు ఇవ్వమని కాంట్రాక్టర్ ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డిని ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకుండా తనను బెదిరించాడని చెక్క వెంకట రాముడు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డిపై ఫిర్యాదు చేయగా ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు ఆదివారం తెలిపారు.

## మహిళ మెడలో నుండి బంగారం వెండి నగలు చోరీ

**మనోహరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామంలోని కేతమ్మ గుడి వద్ద మన్నే రామవ్వ అనే మహిళ కొత్తపల్లి గ్రామస్తురాలు రాయపోల్ నుండి గజ్వేల్ కి వెళ్ళింది అక్కడ నుండి పాములపర్తి కి వెళ్ళుటకు బస్ స్టాండ్ లో ఉండగా ఒక మహిళ, మరో వ్యక్తి ఇద్దరు కలిసి రామవ్వ అనే మహిళను బైక్ పైన ఎక్కించుకొని పాములపర్థిలో దించుతామని మాయ మాటలు చెప్పి ఆమెకు తెలియకుండా పరికిబండ శివారులోని క్యాతమ్మ గుడి వద్దకు తీసుకొని వచ్చి మద్యం తాగించిన అనంతరం సదరు మహిళ మత్తులో ఉండగా మెడలో నుండి తులం బంగారు గుండ్లు, 50 తులల వెండి కళ్ళ కడియాలు తీసుకొని పరారీ అయ్యారు, బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## మెగా టౌన్‌షిప్‌ను ప్రకటించిన జి స్క్వేర్ గ్రూప్




**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** దక్షిణ భారత దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు, మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విశాలమైన టౌన్‌షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్‌ను ప్రకటించింది. ఆదివారం జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఎండీ బాల రామజేయం మాట్లాడుతూ రాకిండో నుండి 714 ఎకరాల ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకోవడమనేది కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే భారీ పెట్టుబడుల శ్రేణిలో తాజాదని పేర్కొన్నారు.

## ఉద్యమకారుడికి దక్కిన మంత్రి పదవి



**భువనగిరి, జూన్ 8(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రాష్ట్ర మంత్రివర్గంలోకి తెలంగాణ సాధన పోరాటంలో పార్లమెంటు సాక్షిగా రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసినా వ్యక్తిలో ముందు వరుసలో ఉన్న వివేక్ వెంకటస్వామినీ మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివేక్ వెంకటస్వామి పార్లమెంటు సభ్యుడిగా పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన వ్యక్తులో ముందు వరుసలో ఉంటారని ఆయన కొనియాడారు ఉద్యమకారునికి మంత్రి పదవులు అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అట్లనే ఉద్యమకారులకు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి




**అల్వాల్, జూన్ 8 (నిఘా న్యూస్):** ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తబస్తీ అంబేద్కర్ కమ్యూనిటి హాల్ లో లైఫ్ లైన్ తులసి ఆసుపత్రి వారి సహకారంతో తెలంగాణ తమిళ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ప్రతి మూడు, నాలుగు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాల న్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా ఆమె, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాల్, రాకేష్, అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన




**మల్కాజిగిరి, జూన్ 8 (నిఘా న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి మజిద్ లో ఆదివారం అసరా డయోగ్నస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించిందని, ఇందులో బీపి, షుగర్, నేత్ర పరీక్షలు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు, మజీద్ కమిటీ సభ్యులు ఎండి హైమద్, కరిముల్లా, ఆజాజ్, అల్తాఫ్, మాజీద్, ముస్తాఫ్, నహీం, నవి భాష, శివ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

## బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్



**మల్కాజిగిరి, జూన్ 8 (నిఘా న్యూస్):** విద్యార్థులు బాగా చదవి ఉన్నత స్థితికి చేరుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ అన్నారు. మల్కాజిగిరి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మల్లి కార్జున నగర్‌లోని గంగపుత్ర భవన్లో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్ గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలయ్య ప్రధాన కార్యదర్శి ఆదిశంకర్ ట్రెజరర్ ఎల్లయ్య నాయకులు బైరు అనిల్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 వరకు మూడు నెలల రేషన్ బియ్యం




**శామీర్‌పేట, జూన్ 8 (నిఘా న్యూస్):** మూడు నెలలకు ఒకేసారి సరిపడా సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని లబ్ధిదారులు భావించి కంగారు పడుతున్నారు. కానీ ఈ మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇట్టి విషయాన్ని రేషన్ కార్డు దారులు గమనించాలని డీఎస్ఓ ఓ ప్రకటనలో తెలిపారు.

# బీరంగూడలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం

## శంకుస్థాపన చేసిన నీలం మధు ముదిరాజ్



**అమీన్‌పూర్, జూన్8 (నిఘా న్యూస్):** ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్పూర్ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణనతో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా బలపడాలని సూచించారు. ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య, శ్రీశైలం, మల్లేష్,పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



## డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రు నాయక్

**డోర్నకల్, జూన్ 8 (నిఘా న్యూస్):** ప్రజా పాలన బడుగు బలహీన హరిజన గిరిజనుల శ్రేయస్సు కోరే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గిరిజన బంజారా నాయకుడు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ ఇవ్వటం సంతోషకరమని మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో రామచంద్రనాయక్‌కు డిప్యూటీ స్పీకర్ ఇవ్వడంతో సంతోషకరమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాల సుమీ చంద్ జైన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి రాహుల్ గాంధీ నాయకత్వంలో గిరిజన బంజారా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు డిప్యూటీ స్పీకర్ ఇవ్వటం హర్షనీయమని గత ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గం లో 53 వేల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలు అందిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేను గౌరవించిన ఏఐసీసీ అధ్యక్షులకు, సోనియా గాంధీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాద శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ, తారాచంద్, హనుమా, ఖాదర్ బాబా కేశ బోయిన కోటిలింగం, ఆంగోత్ వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు సుశీల్ కుమార్ జైన్, ఫరీద్, యాకయ్య సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి నాని, వీరబోయిన ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి సతీమణి మాధురి





- ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు హాజరు
- పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించిన పొంగులేటి మాధురి

**ఖమ్మం, జూన్ 8(నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం సీత్యా తండాలో అభయ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరు కార్యక్రమంతో ప్రారంభమైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పర్యటన. అక్కడ నుంచి నిర్విరమంగా సుమారు ఆరున్నర గంటలపాటు పాలేరు,ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. వివాహ వేడుకలకు హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పంచెకట్టు, ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను దీవించారు.

ఇలా ఆదివారం రోజంతా ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాలకు హాజరవుతూ బిజీబిజీగా గడిపారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం బికారి తండా, సీత్యా తండా, నాయకన్ గూడెం, పాలేరు, చేగొమ్మ గ్రామాల్లో, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, పైనంపల్లి, గువ్వలగూడెం గ్రామాల్లో, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల, సత్యనారాయణ పురం, కరుణగిరి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెం, ఎఫ్ సీ ఐ గోదాం, ఖానాపురం, బల్లేపల్లి, శ్రీనగర్ కాలనీ, రాపర్తినగర్, గోపాలపురం, మమత రోడ్ తదితర ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ముగిసిన నృత్యాంజలి వేసవి శిక్షణా శిబిరం





**షాద్‌నగర్, జూన్ 8(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో శివ మారుతి దేవాలయంలో నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్టూట్ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ముగింపు సందర్భంగా నాట్య గురువు సరోజా చంద్రలేఖ, స్థానిక కూచిపూడి గురువైన రాగిని శర్మ ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్యన శిక్షణ పొందిన చిన్నారుల చేత నృత్య రూపాలను చూపర్లను మంత్రముగ్ధులను చేసింది. మొత్తం 60కళా రూపాలను ప్రదర్శించారు. వేసవి శిక్షణలో పాల్గొన్న వారికి మెమెంటో, పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రముఖ పౌల్ట్రీ వ్యాపార వేత్త పాతూరి వెంకటరావు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు రమేష్, టీవీ రంగయ్య, రంగనాథం, చెంది మహేందర్ రెడ్డి, ఠాగూర్ స్కూల్ వ్యవస్థాపకులు ఎన్‌కె రాజేంద్ర ప్రసాద్, రిటైర్ డిప్యూటీ ఎమ్మార్వో రామారావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, శివ మాస్టర్, వ్యాఖ్యాతగా హరీష్ శర్మ పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంప్రదాయ కళలు అయిన కూచిపూడి, భరతనాట్యం లాంటి వాటిని కాపాడే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ నిర్వాహులను ప్రత్యేకంగా అభినందించారు. శివ మారుతి దేవాలయంలో పురోహితులుగా ఉన్న రవి శర్మ తన కుమార్తె రాగిని శర్మకు ఈ నాట్యాన్ని నేర్పి ఎన్నో అవార్డులు అందుకున్న రాగిని ఈ కార్యక్రమం నిర్వహించటం సంతోష దాయకం అన్నారు. ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని రాగిణికి వెన్నుదన్నుగా ఉండి ఆర్థికంగా భరించిన రవి శర్మకు అభినందనలు తెలిపారు. అనంతరం రవిశర్మ దంపతులు అతిథులను సన్మానించారు.రాగిని శర్మను అతిథులు ఘనంగా సత్కరించడం జరిగింది.కార్యక్రమం ముగిసిన తరువాత అందరికీ రవి శర్మ దంపతులు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారం వారం కూచిపూడి భరతనాట్యం క్లాసులు ఉంటాయని రాగిణి శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళలను ప్రోత్సహించే ఉద్దేశం చేతనే ఇలాంటి కార్యక్రమాలను మునుముందు మరిన్ని ఏర్పాటు చేస్తామని రాగిని శర్మ పేర్కొన్నారు.

# దళిత నేతలను అణచివేస్తున్న మంత్రులు ఎమ్మెల్యేలు

## మాదిగ హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భర్తపురం జాన్




**వరంగల్, జూన్ 8 (నిఘా న్యూస్):** వరంగల్ లో దళిత నాయకులను అణచివేసిన రాజకీయ నాయకులు పలు రాజకీయ పార్టీలలో గతంలో దళితులు వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో ముందు వరుసలో దళిత నాయకులు ఉండేవారు పోలేపాక ఆనంద్, పోలేపాక ప్రతాప్, పుల్ల కోర్నేలు, పుల్ల భాస్కర్, టి లక్ష్మణ్ గుడిమల్ల రవికుమార్, జన్ను రవి తదితరులు వివిధ రాజకీయ పార్టీల్లో పెద్ద ఎత్తున ఉండేవారు రాను రాను వీళ్ళ పేరు కనుమరుగైపోయింది రానున్న రోజుల్లో దళితులను రాజకీయంగా ఆర్థికంగా నైతికంగా విలువలు కోల్పోయేలా చేసి నియోజకవర్గంలో వీళ్ళ ఉనికి లేకుండా చేస్తున్నారు గతంలో ఉన్న మంత్రులు, మాజీ మంత్రులు బస్వరాజ్ సారయ్య కడియం శ్రీహరి మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రముఖ రాజకీయ నాయకులు. దళిత నాయకులను ఏ మాత్రం ఎదగనివ్వకుండా. అడుగడుగునా అడ్డుపడ్డారు గతంలో బంగారు లక్ష్మయ్య జాతీయ, నాయకుడు ఉండే వారు ప్రస్తుత రోజుల్లో అన్ని పార్టీల్లో ఉండే దళిత నాయకులు. పదవుల కోసం ఎమ్మెల్యేల మంత్రుల, చుట్టూ పడిగాపుల కాస్తున్నారు. అయినా పట్టించుకోని రాజకీయ నాయకులు ప్రభుత్వాలు ఇకనైనా కళ్ళు తెరవాలి దళితులైన నాయకులకు భారత రాజ్యాంగంలో విలువలను ప్రణాళికలను మౌలిక సదుపాయాలను మాకు కలిగించక వాటిని కాలరాస్తున్న రాజకీయ నాయకులు కాబట్టి మాకంటూ రాజకీయ, గుర్తింపు తీసుకురావాలి. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్పొరేషన్ లో నైనా పదవులు. దళిత నాయకులకు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం చూడాలని దళిత నాయకులు ఆందోళన చెందుతున్నారు. 1972లో ఇందిరాగాంధీ, ఎస్సీ, దళితుల కొరకు స్పెషల్ ఫండ్ కేంద్రం నుండి ఎస్సీ, దళితులకు కేటాయించగా దాని ప్రణాళిక ఇంతవరకు సిద్ధం కాలేదు. ఆ బడ్జెట్ ఎక్కడికి వెళ్తుందో తెలియలేదు. ఎస్టి వాళ్లకు ఐటీడీఏ వినియోగించుకున్నారు. ఈ రాజకీయ నాయకుల మౌనమేంటిది, దళిత ప్రజలకు తెలియజేయాలని మాదిగ హక్కుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు భర్తపురం జాన్ కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు

## ఆసుపాకలో ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




**అశ్వారావుపేట, జూన్ 8 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని మండల్ పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఎచ్ఎం విజయలక్ష్మి పేర్కొన్నారు. అశ్వారావుపేట మండలం,ఆసుపాక గ్రామంలో ఆదివారం ఎచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యయులు గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహనతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యను అభ్యసించాలని వారి తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ బోధన, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, అటల్ టింకరింగ్, ల్యాబ్ అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. బడి ఈడు పిల్లలను బడికి పంపించి, గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస రావు, ఆర్.రాంప్రసాద్, కే.నాగలక్ష్మి, కే.రాజేశ్వరి, వి.రమాదేవి, ఎస్.లక్ష్మీ, బి.సాల్మన్ రాజు, వి.ఫణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులకు భూమి పూజ చేసిన మంత్రి



**కొలిమిగుండ్ల, జూన్ 8(నిఘా న్యూస్):** కోయిలకుంట్ల పట్టణ సమీపంలో నంద్యాల జమ్మలమడుగు జాతీయ రహదారి నిర్మాణ పనులకు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం నాడు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. నంద్యాల జమ్మలమడుగు జాతీయ రహదారి 62 కిలోమీటర్లు 671 .81 కోట్లతో జాతీయ రహదారి నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. కడప జిల్లా జమ్మలమడుగు నుండి నంద్యాల మీదుగా హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణికులకు సులువుగా ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. రెండు సంవత్సరాలలోపు జాతీయ రహదారి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గడ్డం రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బివి ప్రసాద్ రెడ్డి, కాబోయే మార్కెట్ యార్డు చైర్మన్ కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎదమకంటి ఉగ్రసేనారెడ్డి, కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన విఠల్ రెడ్డి



**లోకేశ్వరం,జూన్8 (నిఘా న్యూస్):** మండలంలోని మన్మద్,గ్రామానికి చెందిన పీరాజీ, కుటుంబ సభ్యులను, అవర్గ గ్రామానికి చెందిన దేవదాస్ పటేల్, కుటుంబ సభ్యులను ఆదివారం ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ ఎంపీపీ లలిత భోజన్న, మాజీ ఎంపిటిసి సాయా రెడ్డి, సిహెచ్ భోజన్న,ముత్యం, దశరథ్, కదం మోతిరం,గంగన్న, సాయన్న,జుట్టు భూమన్న,భోజరెడ్డి, భోజరెడ్డి,విఠల్ తదితరులు ఉన్నారు.

# భైంసాలో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



**భైంసా, జూన్ 8 (నిఘా న్యూస్):** పట్టణంలో హిందు వాహిని మహిషా ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య వాద దినోత్సవాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని హిందూ వాహిని తెలంగాణ ప్రాంత యువ వాహిని సహ ప్రాముఖ్ చింతపండు మహేష్ హిందూ వాహిని తెలంగాణ ప్రాంత సహ ప్రచార ప్రాముఖ్ శ్రీకాంత్ నూతన హిందూ వాహిని మహిష కమిటి (అధ్యక్షులు) సంయోజక్ బజనౌల్ల వినాయక్ సహ సంయోజక్ ఆకుల చరణ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ్ చింతపండు మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో తొలి హైందవ సింహాసనాదీసుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. శివాజీ మహారాజ్ రాజ్యభిషేకం ద్వారా హిందూ స్వాభిమానం ఎలా మేల్కొన్నదీ,ఆయన పరిపాలన,ధైర్య సాహసాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయనీ చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వారు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక యువత కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై దేశభక్తి సందేశాన్ని ప్రచారం చేశారు. ఈ విధంగా భైంసా హిందూ సామ్రాజ్య దినోత్సవం ఉత్సాహంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

# అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్న ప్రభుత్వం

**• కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరం • చౌకధరల దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె**





**అశ్వారావుపేట, జూన్ 8 (నిఘా న్యూస్):** అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట మండలం, రెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం సందర్శించారు. ప్రభుత్వం రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల వరకు ప్రజలకు సరిపడేలా సన్నబియ్యాన్ని ముందుగా పంపిణీ చేస్తున్న సందర్భంగా ఈ తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ సమయంలో నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షించి డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా నాణ్యత గల బియ్యం సరైన బరువుతో అందజేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి రేషన్ సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా మనమంతా కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమన్నారు. ఎక్కడైనా లోపాలుంటే అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు.

## గుండ్లగూడెంలో ఆలేరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఆశా వర్కర్లు పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ**



**ఆలేరు, జూన్ 8(నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని గుండ్లగూడెం గ్రామంలో ఆపద్బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు గుండెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ దూసరి విజయ అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకల సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ద్వారా అంగన్వాడి, ఆశా వర్కర్లకు, గ్రామ పంచాయతీ కార్మికులకు బట్టలు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జూసరి విజయ అంజయ్య గౌడ్ మండల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు మైదాన్ రాములు, మల్లారెడ్డి ఇసాక్ మేకల నరేష్ మల్లేష్ ప్రశాంత్ రాజు సుభాష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు





**ఆలేరు, జూన్ 8 (నిఘా న్యూస్):** గుండాల మండలం వెల్మజాల గ్రామంలో స్థానిక ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగుల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంచుతూ ఎమ్మెల్యే ఐలన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ యాదవ్ నాయకులు మంద రాములు పేరం నాగరాజు సంగి శ్రీనివాస్ సంఘీ బాలరాజ్ సింగారం నరసింహ పడకంటి ఆంజనేయులు మాజీ సర్పంచ్ మేకల రమేష్ సింగారం వెంకటేష్ తిరుమల నాగిరెడ్డి వల్లపురెడ్డి నరసింహారెడ్డి గణేష్ ఎలగందుల బాలరాజ్ కోడారి బాల నరసయ్య బుడుగుల భాస్కర్ సంఘీ బాలరాజ్ ఎలగందుల ఎల్లయ్య సప్పరి వినోద్ గచ్చిగోల యాదగిరి జెర్రిపోతుల మధు నీరటి పురుషోత్తం కచ్చిగల మహేందర్ బుడుగుల అశోక్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**అంబర్‌పేట, జూన్ 8(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్, శంకర్ నగర్ లోని శ్రీరేణుకా ఎల్లమ్మ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 6వ తేదీన మొదలైన ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఉదయం శాంతిపాఠము, హోమాలు, మహాపూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, దిష్టికుంభము, మహా కుంభ సంప్రోక్షణ జరిగాయి. 11గంటలకు రేణుకా ఎల్లమ్మ(జమదగ్ని) శాంతి కళ్యాణం, నెదురు బోనాలు, పండిత సన్మానం గావించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్ట నిర్వహణ శ్రీబీటుకూరి విజయసారథి యజ్ఞాచార్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఆదివారం జరిగిన అమ్మవారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ లు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ నగర్ దేవాలయ కమిటి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ గంగి మల్లేష్‌కు భారత ప్రతిభ నోబెల్ అవార్డు



**కీసర, జూన్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ బాషా సంస్కృతి సౌజన్యంతో జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ తో మేడ్చల్ నియోజకవర్గం ప్రజా సేవకునికి భరత్ ప్రతిభ నోబెల్ అవార్డు గ్రహించిన డాక్టర్ గంగి మల్లేష్. ఈ సందర్బంగా జి సి ఎస్ వల్లూరి ఫౌండేష ఆధ్వర్యంలో పెద్ద పెద్ద ప్రముఖ వ్యాపార వేత్తలకు, సంఘ సేవకులకు భరత్ ప్రతిభ నోబెల్ అవార్డులను ఈ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులు సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ అవార్డులు పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేసిన వారిని వరిస్తుందని ప్రజాసేవలో ఎవరైతే పాలుపంచుకుంటారో వారిని ఎంపిక చేసి వారిని గుర్తించి ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని, ఈ అవార్డులతో వారికి మరింత ప్రజాసేవ చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ తెలంగాణలో, భారతదేశంలో ఎంతో మందికి అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని ఈ అవార్డులతో వారికి మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గంగి మల్లేష్ మాట్లాడుతూ నన్ను ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డులతో మరింత సేవ చేసే అవకాశం ఉత్సాహంగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ అవార్డుల ఎంపిక కష్టకాలంలో ఉన్న పేదలకు ఆదుకునే వారికి ఇస్తారని వారిని ఎంపిక చేసి ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్యుడు దైవజ్ఞ శర్మ, జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్, ఇతర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని**

**ముషీరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ కల్చరల్ అసోసియేషన్ హాల్లో డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని పాల్గొనీ పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. డివిజన్ లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే ప్రధాని నరేంద్ర మోదీ పదకొండు సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయాన్ని అందించి,మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాక తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా కృషి చేయాలని కార్పొరేటర్ పావని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీనగర్ డివిజన్ బీజేపీ నూతన కమిటీకి ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ ,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్,సీనియర్ నాయకులు శ్రీకాంత్,వి, ఎస్,టి రాజు, ఆకుల సురేందర్,శివ కుమార్,సత్తి రెడ్డి, విష్ణు ప్రసాద్ బాల కృష్ణ,శ్రీనివాస్ యాదవ్,విజయ లక్ష్మి నూతన కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదుపుతో భవిష్యత్తుకు పునాదులు



**భక్త మార్కండేయ, పద్మశాలి పొదుపు సంఘం**

**మహేశ్వరం, జూన్ 8(నిఘా న్యూస్):** నేటి పొదుపుతో రేపటి భవిష్యత్తు ఆనందదాయకం మారుతుందని కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవనం కొనసాగిస్తారని శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ, పద్మశాలి పొదుపు సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘాన్ని 2005 జనవరి 16న, 16 మందితో ప్రారంభమైన పొదుపు సంఘం నేడు 720 మంది సభ్యులుగా చేరి, పద్మశాలి పొదుపు సంఘం 20 వసంతాలు పూర్తి చేసుకుందని సంఘం సభ్యులు తెలిపారు. 20వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం భవనంలో పద్మశాలి పొదుపు సంఘం పాలక మండలి సభ్యులు భక్త మార్కండేయ స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, సంఘ ఉద్దేశ్యము గురించి సంఘ సభ్యులకు వివరించారు. సంఘంలో అప్పులు, వడ్డీలు,ఆలస్య రుసుము, సంఘ బీమా పథకము, కళ్యాణ జ్యోతి నిధి, విపత్ సహాయ నిధి, పెన్షన్ డిపాజిట్లు, పెన్షన్ నిధి, భవన నిధి, మరణ ఉచిత సహాయము లాంటి పథకాల ద్వారా సంఘ సభ్యులకు అందే ప్రయోజనాల గురించి సంఘంలో ఉన్న సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపకులు గుర్రం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మస్నా రవికుమార్, ముఖ్య సలహాదారులు వడిగ చర్ల పరమేష్, గుర్రం ధనరాజ్, ఉపాధ్యక్షులు ఓగ్గు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేష్, కోశాధికారి కెంచె శ్రీకాంత్, సహాయ కార్యదర్శి పున్న విష్ణు, పాలకవర్గ సభ్యులు గుద్దేటి బిక్షపతి, పుప్పాల శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, ఉప్పల రమ్య, గుర్రం నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీ యూత్ వింగ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**సీ ఉపాధ్యక్షులు కరుమూరి తేజ, సెక్రటరీ గౌతమ్ హాజరు**



**కూకట్‌పల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):** సనాతన ఎంటర్ప్రెనర్స్ అసోసియేషన్ (సీ) యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం యూత్ కార్నివార్ స్పోర్ట్స్ మీట్ కూకట్పల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ యూత్ కార్నివాల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని "సి" ఉపాధ్యక్షులు కరుమూరి తేజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో కశ్యప్ కింగ్స్, బ్రహ్మాస్త్ర బ్లాస్టర్స్, పరశురామ్ ఫినిషర్స్, వేదిక వాల్కనోస్, గరుడ గ్లాడియేటర్ టీమ్స్ తదితరులు క్రికెట్ మ్యాచ్ లు ఆడి అలరించారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ సెక్రెటరీ గౌతం వలివేటి, కో కన్వీనర్స్ యామిని కాళీమాత, కోఆర్డినేటర్ శరన్ కశ్యప్, శ్రీవాత్సవ, ఫౌండర్ అమృత్ ముళ్ళపూడి, నేషనల్ సెక్రెటరీ శ్రీనివాస్, టీజీ అధ్యక్షులు సాయిప్రసాద్, ఎంపైర్స్ శేషాచలం శర్మ, నాయకులు ఏం ఎస్ ఎన్ మూర్తి ,వారణాసి చంద్ర కాళీమాత, ఐసోల జస్వంత్, కశ్యప్, చరణ్, శ్రీ వాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## యూపిఎస్‌సి విజేతలకు సన్మానం

**హాజరైన అడిషనల్ డిజి మహేష్ భగవత్**



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** కృష్ణ ప్రదీప్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో యూపీఎస్సీ 2024 సివిల్ పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులను ఘనంగా సన్మాన కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రదీప్ మాట్లాడుతూ అకాడమీ రజతోత్సవ సంవత్సరం (2028) నాటికి రెండు తెలుగు రాష్ట్రాలనుండి కనీసం 100 మంది అభ్యర్థులను యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక చేయడం తమ ముఖ్యమైన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేష్ భాగవత్ విద్యార్థులను ఉద్దేశించి సమగ్ర దిశానిర్దేశం చేశారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ భారతదేశం సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన దేశం. సివిల్ సర్వెంట్లు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ వ్యవస్థను డా.బి.ఆర్. అంబేద్కర్, సర్దార్ వల్లభభాయి పటేల్ ఆశయాలను అనుసరించేలా నిర్మించాలని చెప్పారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి



**పెబ్బేరు, జూన్ 8 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని కంబాలపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి. అలాగే బున్యాదీపూర్ గ్రామానికి చెందిన మహేందర్,శ్రీలత నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పెంచికలపాడు గ్రామానికి చెందిన చాంద్ పాషా కుమార్తె, రాజశేఖర్ కుమార్తె పుట్టు చీర కార్యక్రమాలకు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కర్రె స్వామి సత్య రెడ్డి వడ్డె ఈశ్వర్ వెంకటస్వామి గౌడ నాయక్ ఎల్లారెడ్డి రామకృష్ణ సాయి గోపి రామకృష్ణ గోవిందు నాయుడు మజీద్ మధు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ శాంతన్న వేణు నరేష్ సహదేవుడు శీను మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణ పూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్



**పటాన్‌చెరు, జూన్ 8 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి అమీన్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ భవన్ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ముదిరాజ్ భవన్ వంటి అవసరమైన వసతులు ఎంతో అవసరం. ఈ భవన నిర్మాణం స్థానికుల సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు తెలిపిన అంజలి



**హైదరాబాద్, జూన్ 8(నిఘా న్యూస్):** రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు వివేక్ వెంకటస్వామిని కలసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకురాలు సూదగాని అంజలి ఆదివారం మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ సభ్యుడిగా విరోచితమైన పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉన్నాడని ఆమె కొనియాడారు.

## మాగంటికి తలసాని నివాళులు



**సనత్‌నగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న తలసాని మాగంటి గోపీనాథ్ మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతోకృషి చేశారని గుర్తుచేశారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తు, ఆయనకుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

## బుద్ధ వనం మెంటర్‌కు అంతర్జాతీయ అవార్డు



**నాగార్జునసాగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ సిఎండి ప్రస్తుతం బుద్ధ వనం మెంటర్(మార్గదర్శి) మహా ఉపాసిక చెన్నూరు ఆంజనేయ రెడ్డి( రిటైర్డ్ ఐపీఎస్) ఆదివారం బెంగుళూరులోని మహా బోధి బుద్ధ విహార సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ఆచార్య బుద్ధ రఖిత అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. ఆంధ్ర తెలంగాణలో బౌద్ధ సంస్కృతిని దాని పరిరక్షణ గాను ఎంతగానో కృషి చేస్తున్న మహా ఉపాసిక చెన్నూరు ఆంజనేయ రెడ్డికి బెంగుళూరు మహాబోధి బుద్ధ విహార బిక్కుల సంఘం ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బెంగుళూర్ మహాబోధి బుద్ధ విహార సొసైటీ అధ్యక్షులు మహా కశ్యప తెరో, ప్రధాన కార్యదర్శి ఆనంద బంతే, సుగత నంద, బుద్ధదత్త, మహా బోధి బుద్ధ విహార హైదరాబాద్ అధ్యక్షులు, ఆంజనేయ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో పర్యాటకంగా, బౌద్ధ సంస్కృతిని పరిరక్షణకు ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న మహా ఉపాసక చెన్నూరి ఆంజనేయ రెడ్డి ఇంత గొప్ప అవార్డు అందుకోవడంపై బౌద్ధ అభిమానులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, బుద్ధవనం అధికారులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర పంచాయతీ ఎంప్లాయిస్ నూతన కమిటీ ఎన్నిక



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం దోమలగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా శతరాజు మురళి, జనరల్ సెక్రటరీగా సత్తు వెంకన్న, జాయింట్ సెక్రటరీగా మేడబోయిన నరసింహ, ట్రెజరర్ గా తలుపునూరి అశోక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మేదరి రాజేందర్, వడ్లకొండ నగేష్, రాష్ట్ర సలహాదారులు తేలుకంటి మురళి, స్టేట్ కో-కన్వీనర్ కాళ్ళ ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు

## సంరక్ష ఆసుపత్రిలో వైద్యం వికటించి వ్యక్తి మృతి..?

### ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు




**వరంగల్, జూన్ 8 (నిఘా న్యూస్):** వరంగల్ సంరక్ష ఆసుపత్రిలో వైద్యం వికటించి రమణ అనే వ్యక్తి మృతి చెందాడు హాస్పిటల్ ముందు ఆందోళన చేసిన కుటుంబ సభ్యులు. 15వ డివిజన్ మొగిలిచర్ల లో రోడ్డు ప్రమాదానికి గురైన రమణ సంరక్ష ఆసుపత్రిలో చేరిక. తలకు బలమైన గాయం తగలడంతో చికిత్స నిర్వహించిన సంరక్ష ఆసుపత్రి వైద్యులు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే రమణ మృతి చెందాడని కుటుంబీకుల ఆరోపణ. సంరక్ష ఆస్పత్రి ముందు ధర్నాకు దిగిన మొగిలిచర్ల గ్రామస్తులు. గ్రామస్తుల ధర్నాతో ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు. సంరక్ష హాస్పిటల్ కు వైద్యం కోసం వస్తే ప్రాణాలు తీసిన సందర్భాలు ఇలాంటివి ఎన్నో ఉన్నాయి ఈ హాస్పిటల్ పై వైద్యులపై జిల్లా కలెక్టర్ వైద్య శాఖ అధికారులు ఇలాంటి ఘటనలు పున వృద్ధాంతం మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలంటూ బాధితులు పెద్ద ఎత్తున కోరుతున్నారు.


## మాగంటి మృతి పట్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతి



**సికింద్రాబాద్, 8 జూన్ (నిఘా న్యూస్):** జుబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాద్ మృతిపట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, పద్మారావు గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మాగంటి హఠాన్మరణ సమాచారం జూబ్లీహిల్స్ ప్రజలకు జీర్ణించుకోలేనిదని పద్మారావు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా విజయంసాధించి ప్రధానంగా పేద అణగారిన, మైనారిటీ వర్గాల సంక్షేమానికి నిరంతరం మాగంటి శ్రమించారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తనకు సుదీర్ఘ కాలంగా వ్యక్తి గత అనుబంధం ఉందని, నిస్వార్థంగా సేవలు అందించి స్థానిక ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల మన్ననలను ఆయన పొందారని తెలిపారు. మాగంటి మృతి పార్టీకి తీరని లోటని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు తనప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాగంటి అందించిన సేవలు చిరస్మరనీయంగా నిలుస్తాయని తనసంతాప సందేశంలో పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# నగరంలో కానరాని బడిబాట

- ప్రైవేటు బాట పడుతున్న విద్యార్థులు
- సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు
- ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు, విచ్చలవిడిగా పుస్తకాల వ్యాపారం
- ప్రభుత్వ పాఠశాలలో మెరుగు పడని ఉత్తీర్ణత శాతం




**అంబర్‌పేట, జూన్ 8(నిఘా న్యూస్):** నూతన విద్యా సంవత్సరం సందర్భంగా బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నగరంలో నామమాత్రంగా కొనసాగుతుందనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఏడాది బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు అన్ని మండలాల్లో (12 రోజుల పాటు) నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ విద్యా ర్థుల నమోదును పెంచేందుకు విద్యాశాఖ కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తమ స్కూల్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లించేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను కలిసి సర్కారు బడుల్లో అందిస్తున్న ఉత్తమ విద్య గురించి, ఉచితంగా అందించే మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, ఎస్సీ, ఎస్టీ స్కాలర్షిప్ లపై అవగాహన కల్పించాల్సి ఉంది. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఏపీసీసీ) ల ద్వారా తీర్చి దిద్దుతున్న పాఠశాలల అభివృద్ధిని, ఇంగ్లిష్ మీడియం విద్యపై తల్లిదండ్రులకు వివరించాల్సి ఉంటుంది. ప్రధానంగా అంగన్వాడీల్లో 5 ఏళ్లు పూర్తయిన పిల్లలను వారి ఇంటి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి. అయితే అంబర్ పేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఒకపక్క మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను నెలరోజుల ముందు నుండే ఇంటింటికి పంపించి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించే దిశగా కృషి చేస్తుండగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినా చేర్పించకున్నా తమ జీతం డబ్బులు తమకు వస్తాయనే రీతిలో ఇక్కడి ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండగా, అంబర్‌పేట మండలంలో మాత్రం దానికి సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలు జరగడంలేదని వారు అంటున్నారు. దీనికి ప్రభుత్వ ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి కారణమని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అంబర్ పేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పూర్తిగా పడిపోయిందని, పాఠశాలల్లో కనీస వసతులు కరువయాయనే కారణంగానే తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ముందుకు రావడంలేదని పలువురు పేర్కొంటున్నారు. మండలంలోని అంబర్ పేట సిపిఎల్( కిషన్ రెడ్డి స్కూల్) పాఠశాలలో తప్ప మిగతా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావడంలేదని వారు అంటున్నారు.

## ఘనంగా మధిర కళాశాల స్వర్ణోత్సవాలు






**మధిర, జూన్ 8(నిఘా న్యూస్):** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి1969లో ఏర్పాటైన ఈ కళాశాల 56 ఏళ్లను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా పూర్వ విద్యార్థుల కమిటీ నిర్వహించింది. స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో పూర్వ విద్యార్థుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు అలనాటి మధుర జ్ఞాపకాలతో, తోటి స్నేహితులతో పులకించారు. నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ సభలో పూర్వ విద్యార్థులు వారి వారి అనుభవాలను సహచరులతో పంచుకుంటూ మాట్లాడారు. కష్టపడితే దేన్నైనా సాధించవచ్చునన్న విషయానికి ప్రస్తుత పూర్వ విద్యార్థులను చూస్తే అర్థమవుతుందన్నారు. అప్పట్లో ఎలాంటి సదుపాయాలు లేనప్పటికీ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం మామూలు విషయం కాదన్నారు. ఈ వేడుకల్లో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి డాక్టర్, ఇంజనీర్, ఉపాధ్యాయ, రాజకీయ, వ్యాపార, ఇంజనీర్, లాయర్, వ్యవసాయ, వివిధ హోదాల్లో అనేక రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ అకాల మృతి చెందిన పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమ యాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

– జూబ్లీహిల్స్ జూన్ 8 (నిఘా న్యూస్):

## విద్యుత్ వైర్ల చోరీలో ఏఈ హస్తంపై అనుమానాలు

- టీజీఎస్ పిడీసీఎల్‌కు చెందిన అల్యూమినియం వైర్లు చోరీ
- ముగ్గురి అరెస్ట్, - లక్షన్నర విలువైన వైర్ స్వాధీనం

**అంబర్‌పేట, జూన్ 8(నిఘా న్యూస్):** అంబర్ పేట పరిసరాల్లో విద్యుత్ శాఖకు (టీజీఎస్ పిడీసీఎల్) సంబంధించిన విలువైన అల్యూమినియం వైర్లు మాయమవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్ల వద్ద పని చేసే కొంతమంది సిబ్బంది ఈ అల్యూమినియం వైర్లను గుట్టుచప్పుడు కాకుండా తస్కరించి స్క్రాప్ దుకాణాల్లో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇందులో కొంతమంది విద్యుత్ ఉద్యోగుల హస్తం కూడా ఉంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ వైర్ల చోరీలపై విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దీనిపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే గత శుక్రవారం అంబర్ పేట బతుకమ్మ కుంట నందనవనం కాలనీలోని లక్ష్మీనరసింహ స్క్రాప్ షాప్ వద్ద టాస్క్ ఫోర్స్, అంబర్ పేట పెట్రోలింగ్ పోలీసులు నిఘా పెట్టారు. ఆ సమయంలో స్క్రాప్ దుకాణంలో అల్యూమినియం వైర్లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు యజమాని చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతని ఇచ్చిన సమాచారం మేరకు అల్యూమినియం వైర్లను విక్రయించిన విద్యుత్ శాఖ కాంట్రాక్టు హెల్పర్ శివ బతుకమ్మ కుంటకు చెందిన కె. నరేందర్ (30), రెడ్ బిల్డింగ్ ప్రాంతానికి చెందిన డి. వీరు (38) లను పోలీసులు అరెస్టు చేశారు.

అనంతరం స్క్రాప్ దుకాణంలో వీరు విక్రయించిన రూ.లక్ష50 వేల విలువైన అల్యూమినియం వైర్, ఓ ఆటో ట్రాలీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అల్యూమినియం వైర్ల విక్రయ మాఫియాతో ఓ విద్యుత్ శాఖ ఏఈకి సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరి కొంతమంది కాంట్రాక్ట్ హెల్పర్లు ఈ చోరీలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది.




## తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడి రాజీనామా

### ఎన్నికైన 24 గంటల్లోనే రాజీనామా చేయడం గమనార్హం



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి నిర్మాత సునీల్ నారంగ్ రాజీనామా చేశారు. నిన్న ఆయన నిర్వహించిన ప్రెస్ మీట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. తనకు సమాచారం ఇవ్వకుండా చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని పేర్కొన్నారు. వాటికి తాను ఎలాంటి బాధ్యత వహించబోనని స్పష్టం చేశారు. ఎన్నికైన 24 గంటల్లోనే పదవిని వీడటం గమనార్హం.

## చేపల వలలో చిక్కుకుని యువ రైతు మృతి



**నిజాంపేట్, జూన్ 8 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పరిధిలోని రాంరెడ్డి పేట్ నిజాంసాగర్ డ్యాం బ్యాక్ వాటర్ లో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి, వలకు చుట్టుకుని దుర్మరణం చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశం కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుల్ల గంగారం (35) చేపల వేటతో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం మృగశిర కార్తి కావడంతో చేపలు పట్టి అమ్ముకుంటానని నిజాం సాగర్ బ్యాక్ వాటర్ లో వలకు చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. భార్య దస్తవ్వ (30) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# లారీని ఢీ కొన్న ట్రావెల్ బస్సు



### ఒకరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు

**పెబ్బేరు, జూన్ 8 (నిఘా న్యూస్):** ముందు వెళ్తున్న ఇసుక లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం తెల్లవారుజామున నంద్యాల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఇసుక లారీ పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై అకస్మాత్తుగా ఆగింది. డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకనే చిత్తూరు నుంచి హైదరాబాద్ కు వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీ కొట్టింది. బస్సు క్లీనర్ కైపు నాగేంద్రప్రసాద్(23) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కడప జిల్లా కాజీపేట మండలం బాలానగర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. లారీ డ్రైవర్, క్లీనర్ తో పాటు బస్సులోని ఇద్దరు ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. 108కు సమాచారం ఇచ్చిన వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రులను వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com